క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి



తిరుమలగిరిలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధిహామీ ఉద్యోగులు

తిరుమలగిరి : ఉపాధి హామీ సిబ్బందికి పే స్కేల్ ఇప్పించాలని శుక్రవారం తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్‌కుమార్‌కు ఎమ్మెల్యే నివాస గృహంలో ఉపాధిహామీ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల రవి, లక్ష్మి, సుధీర్‌రెడ్డి, విజయ్, ముక్కంటి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విప్లవ పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పాటు



జెండా ఆవిష్కరిస్తున్న డేవిడ్ కుమార్

దురాజ్‌పల్లి : ప్రజాస్వామిక విప్లవ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైనదని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ ఆకాంక్షల దీక్ష దినంగా పాటిస్తూ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, కారింగుల వెంకన్న, పోలెబోయిన కిరణ్, ఎస్‌కే. సయ్యద్, పెద్దింటి అశోక్ రెడ్డి, మందడి శ్రీధర్ పాల్గొన్నారు.

జయ స్కూల్‌లో ఉత్సవాలు



మాట్లాడుతున్న కరస్పాండెంట్

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం జయ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ జయవేణు గోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జయ స్కూల్ విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతిని గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భానుపురి : పోరాడి సాధించుకున్న తెలంగాణలో రిటైర్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రిటైర్డు ఉద్యోగులు రామచంద్రయ్య, వీరభద్రంలను సన్మానించారు. కార్యక్రమంలో రాంబాబు, హమీద్‌ఖాన్, విద్యాసాగర్, జగన్ మోహన్‌రావు, భాస్కరాచారి, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, సోమయ్య, వీరయ్య, సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, మేరీ, పుల్లయ్య, నర్సయ్య, రామనర్సయ్య, వెంకన్న, సోమేశ్వర్‌రావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడుదాం



తెలంగాణతల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ జన సమితి నాయకులు

భానుపురి : తెలంగాణలో కేసీఆర్ విద్రోహ పూరిత అవినీతి పాలనకు చరమగీతం పాడుదామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. తెలంగాణ జన సమితి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని జన సమితి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్యయాదవ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్, రఫీ పాషా, బొమ్మగాని వినయ్‌గౌడ్, ఈశ్వర్ సింగ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ధనమూర్తి



మోతె : మండల కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మోతె గ్రామానికి చెందిన ఇండ్ల ధనమూర్తి, ఉపాధ్యక్షుడిగా నూకల ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా అంబటి వెంకటరెడ్డి, కోశాధికారిగా నవిలె సాయి, కోఆర్డినేటర్‌గా గగ్గినపల్లి సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

రాష్ట్ర అవతరణ వేడుకలను సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులతో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



పరేడ్ గ్రౌండ్‌లో వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు



తుంగతుర్తి కోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి షాలిని, తదితరులు



తిరుమలగిరిలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రసంతసతీష్



అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సీఈఓ రామస్వామి



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం



సూర్యాపేట రూరల్ : జెండాను ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ జమీరుద్దీన్



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ పోతరాజు రజని



నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కూరం మణి



తుంగతుర్తిలోని ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రంగారావు



ఆత్మకూరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ పుష్ప



సూర్యాపేటలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో సన్మానం పొందిన తెలంగాణ ఉద్యమకారులు



మద్దిరాలలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎస్‌ఏ.రజాక్



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ రేణుక



నాగారం తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్



నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కళావతి



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు

తుంగతుర్తి వాసికి డాక్టరేట్



మల్లికాంబ

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన వీరబోయిన మల్లికాంబకు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మల్లికాంబ మాట్లాడారు. రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీలో పీహెచ్‌డీలో భాగంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. మల్లికాంబను గ్రామస్తులు అభినందించారు.

శ్రీ రేణుకాయల్లమ్మ పండుగ

చివ్వెంల : బి.చందుపట్లలో శుక్రవారం శ్రీ రేణుకాయల్లమ్మ తల్లి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, గ్రామ సర్పంచ్ బోయిళ్ల క్రిష్ణ పాల్గొన్నారు.

గంగదేవమ్మ పండుగ

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో గంగదేవమ్మ పండుగను యాదవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, గైగుళ్ల లింగయ్య, మాదాల చంద్రయ్య, లింగయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు

తుంగతుర్తి : దేవునిగుట్టతండాలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై భక్తులు దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు ఈరోజీ, ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్, సుమన్, రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో సీపీఐది కీలక పాత్ర



దురాజ్‌పల్లి : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి : తెలంగాణ ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సీపీఐ సీనియర్ నాయకుడు మూరగుండ్ల లక్ష్మయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు, రేగటి లింగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి నరేష్ రెడ్డి, ఎడెల్లి శ్రీకాంత్, సైదులు, గోపి, కామేష్ పాల్గొన్నారు.

ప్రజా ఆకాంక్షలు నెరవేరే వరకు పోరాటాలు



దీక్ష చేస్తున్న ప్రజాపంథా నాయకులు

దురాజ్‌పల్లి : ప్రత్యేక రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షలు నెరవేరే వరకు పోరాటాలు ఆగవని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిన సందర్భంగా ప్రజా ఆకాంక్షలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం దగ్గర దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు ఒకరివి భోగాలు మరొకరివి అన్నట్లు ఉందని అన్నారు. దీక్ష దివస్‌లో కూర్చున్న నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు షేక్ వాజీద్, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, శైలజ, రాజేశ్వరి, లింగమ్మ, బావుసింగ్, రమణ, శోభ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ రాష్ట్రం

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్రం దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పది సంవత్సరాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం తిరుమలగిరి శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూన్ 22వ తేదీ వరకు జరిగే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తలపెట్టిన కార్యక్రమాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు దశాబ్ది ఉత్సవాలలో రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలకు మాట్లాడే నైతికత లేదన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాల్వల వెంట మానవహారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగేంధర్‌రావు, కలెక్టర్ వెంకట్‌రావు, ఇరిగేషన్ ఎస్సీ నాగేశ్వరరావు, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, దశాబ్ది ఉత్సవాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీడీ.కిరణ్‌కుమార్, డీఎస్పీ నాగభూషణం, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి : తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన యూపీఏ మాజీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కృషి వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, అమరేందర్‌రెడ్డి, జమ్మిలాల్, ప్రేమ్‌ప్రసాద్, రంజా, భూక్యానాయక్, మల్లయ్య, సుధాకర్, రవి, వీరేష్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్రాన్ని ప్రసాదించిన యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన యూపీఏ మాజీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చిత్రపటానికి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు తిడుసు లింగయ్య యాదవ్‌లు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ యారాల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎలకంటి సోమయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, కడారి సోమయ్య, నాతి వీరమల్లు పాల్గొన్నారు.

మద్దిరాల : 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది సోనియాగాంధీ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌గౌడ్, ఎస్టీసెల్ మద్దిరాల మండల అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



పెన్‌పహాడ్‌లో..



నాగారంలో..



మద్దిరాలలో..

కుటుంబ పాలన నుంచి విముక్తి కావాలి

దురాజ్‌పల్లి : రాష్ట్రానికి కల్వకుంట్ల కుటుంబం నుంచి విముక్తి కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా శుక్రవారం బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా జైలుకు వెళ్లిన చల్లమల్ల నరసింహ, కట్ల సైదులు, తోట లక్ష్మీనారాయణ, సుభాష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబీద్, ఉపేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో కొట్లాడి తెలంగాణ సాధించాం

మద్దిరాల : కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం బీజేపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంగూరి రమేష్, జలగం అచ్చయ్యగౌడ్, బొమ్మెర వెంకన్న, బీసు చిన్న వీరన్న, యాకయ్య, విక్రమాచారి, మధు, అశోక్, వెంకన్న, రాము, శేఖర్ పాల్గొన్నారు.



జెండాకు వందనం చేస్తున్న బీజేపీ నాయకులు

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

భానుపురి : తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ అనంతుల మధు అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు షేక్ రహమాత్ పాషా, సంతోష్ రెడ్డి, భాషపంగు సునీల్, బొడ్డు కిరణ్, ధరావత్ వెంకటేష్ నాయక్, కొలికపంగు వాసు, ధారావత్ నాగేశ్వరావు, గుద్దేటి మధుసూదన్, పజ్జూరి నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

తిరుమలగిరి : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరులైన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రూ.25 లక్షల ఆర్థికసాయం అందించాలని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో సామాజిక తెలంగాణ మహాసభ జంబూ రాజ్య జన సమితి, బీసీ సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు రాంప్రభు, పత్తేపురం యాదగిరి, చింతకుంట్ల చింతయ్య, ఎర్ర రాంబాబు, శోభాబాయి, తిరుపతి, ఉపేందర్ గౌడ్, గణేష్, లింగయ్య, ఎక్బాల్, మల్లయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరిలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనకల్ : మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ఎస్‌కే నాగుల్‌మీరా, ప్రధాన కార్యదర్శి ఏలేటి నారాయణరెడ్డి, కోశాధికారిగా బంధు కృష్ణయ్యతోపాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

4న సత్యనారాయణస్వామి వ్రతాలు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామ సూర్యక్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో ఈ నెల 4న జేష్ఠ శుద్ధ పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మప్రచార పరిషత్ వారు శ్రీసత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నట్లు సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, వీరహనుమాన్ దేవాలయ నిర్వాహకుడు గుండా శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు సామూహిక వ్రతాలు ప్రారంభమవుతాయని చెప్పారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో వ్రతాలు జరుగుతాయని తెలియజేశారు.

కాలువల వెంట చెట్ల నరికివేత

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువల వెంట ఉన్న చెట్లను శుక్రవారం కొందరు అక్రమార్కులు నరికారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు బొగ్గుబట్టీల కోసం ఎస్సారెస్పీ కాలువ వెంబడి ఉన్న చెట్లను అక్రమంగా నరికారు. అధికారులు వెంటనే సంబంధిత వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.